శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# కుటుంబ సమేతంగా

## శ్రీతిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర

### దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం** నేడు ఉదయం కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించిన మంత్రి ఆనం. ఆలయ అధికారులు మంత్రి ఆనం రామానారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ హిందూ ధర్మానానికి, సనాతన ఆచార వ్యవహారాలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించాను అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాం అన్నారు. రాష్ట్రంలో ధార్మిక చైతన్యం పెంపొందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. తిరుమల శ్రీ వారి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# దేశంలో ఐటీ విప్లవానికి నాంది పలికిన వ్యక్తి

## దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ

- కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవినీతి
- భారీ స్థాయిలో ముడుపులు చెల్లించిన వారికే మద్యం పర్చేజ్ ఆర్డర్లు
- దేశంలో గ్యాస్ కొరత ప్రజలను పట్టిపీడిస్తోంది
- మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ డ్రామాలాడుతోంది
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, మే21, ప్రభాతవార్త** మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను నెల్లూరులోని ఇందిరా భవన్‌లో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐటీ సమాచార విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. భారతదేశం సాంకేతిక రంగంలో పురోభివృద్ధిని సాధించడానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలే కారణం అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ సంస్కరణల్లో భాగంగా 74,74వ రాజ్యాంగ సవరణల ద్వారా సర్పంచ్‌లకు అధికారులు కల్పించిన మహోన్నతి వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రధాని మోడీ చెప్పేది ఒకటి చేసేదొకటిగా ఉండడంతో దేశ ప్రజలు ఆయనపై నమ్మకం కోల్పోతున్నారని వివరించారు. బంగారం కొనొద్దని విదేశాలకు వెళ్లొద్దని పొదుపు మంత్రం జపించిన నరేంద్ర మోడీ విదేశాల్లో విహరిస్తుంటే అంతర్జాతీయ మీడియా నవ్వుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో మూడేళ్లకు సరిపడా క్రూడాయిల్‌ను దేశంలో భద్రపరిచి భవిష్యత్తు అవసరాలపై దృష్టి సారించే వారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. మహిళారిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్లమెంట్‌లో ఏ విధంగా డ్రామాలాడిందో ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. నిజంగా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని మహిళలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధి ఉండి ఉంటే ఆ పార్టీ నేతలు ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లుకి, డిలిమిటేషన్ బిల్లు ముడిపెట్టి ఉండేవారు కాదని తెలిపారు. మద్యం పాలసీ అద్భుతంగా ఉందని కూటమి నేతలు చెబుతున్నారని అది వాస్తవ విరుద్ధం అన్నారు. గతంలో వైసీపీ అనుసరించిన విధానాన్ని నేడు కూటమి ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను అన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**జిల్లా ప్రజల చిరకాల కోరిక దగదర్తి విమానాశ్రయాన్ని ఎప్పటికి పూర్తి చేస్తారు :** మత్స్యకార భరోసా పథకం నిధుల విడుదలకు జిల్లాలోని కావలి నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేశారని దుయ్యబట్టారు. ప్రజల చిరకాల కోరిక దగదర్తి విమానాశ్రయ నిర్మాణంపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. విమానాశ్రయం పూర్తి చేస్తామని నెల్లూరు ప్రజల నుండి ఓట్లు దండుకున్న ఎంపీలు గెలిచిన తర్వాత విమానాశ్రయ నిర్మాణంపై పూర్తి స్థాయిలో చంద్రబాబు నాయుడు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ఇఫ్కో సైజులో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

**వైఎస్ షర్మిల నాయకత్వంపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకం :** రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు జగన్ పవన్‌లా తయారైందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీల వల్ల రాష్ట్రాలకు గాని ఈ దేశానికిగాని ఎలాంటి ప్రయోజనంలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట నడిచేందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంపై నమ్మకంతో వైసీపీ టీడీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అని గుర్తు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా విభజన హామీలు అమలు చేయాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పునరుద్ఘాటించారు. పెట్రో భారం గ్యాస్ కొరతతో రాష్ట్ర ప్రజలు అల్లాడుతున్నారని వాపోయారు. నెల్లూరు జిల్లాలో 140 కోట్ల రూపాయల మీద మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వీటి అమ్మకాలపై కూటమి నేతలు అధికారులకు టార్గెట్లు ఇస్తున్నారని వెల్లడించారు. లిక్కర్ పాలసీ ప్రస్తుతం బాగుంది అంటూనే, అనేక బ్రాండ్ల సరఫరాను ఆపివేశారని వివరించారు. భారీ స్థాయిలో ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే పర్చేజ్ ఆర్డర్లు ఇస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.బాల సుధాకర్, నగర అధ్యక్షుడు ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి కే.సంజయ్‌కుమార్, లీగల్ సెల్ కన్వీనర్ వి.సుధీర్, హనీఫ్, కిశోర్, అల్లావుద్దీన్, మహిళా నేతలు పాల్గొన్నారు.

# జూన్ నెలాకరు కల్లా మలిదేవి బ్రిడ్జి నిర్మాణం పూర్తి

- రెండో కారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం
- ఎస్ఇ దేశనాయక్



**బుచ్చి మే 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మలిదేవి పైన జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం 70 శాతం పూర్తి అయిందని జూన్ నెలాకరు కల్లా పూర్తి స్ధాయిలో నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం మలిదేవిపైన జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం పరిశీలించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు రెండోకారు కేటియించిన విధంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరి అందిస్తామని తెలిపారు. మలిదేవిపైన గతంలో ఉన్న బ్రిడ్జి కన్నా ఈ బ్రిడ్జి పెద్దదిగా వస్తుందని చెప్పారు. వంద సంవత్సరాల క్రితం ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం దెబ్బతినడంతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈబ్రిడ్జి సింగెల్‌లైన్ బ్రిడ్జిగా శాంక్షన్ కాగా స్ధానిక ప్రజల అభ్యంతరాల మేరకు జిల్లా కలెక్టర్, సిఇ, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతో దీనిని డిఎల్‌బిగా ( డబుల్‌లైన్ బ్రిడ్జిగా) మార్చడం జరిగిందని అన్నారు. ఈబ్రిడ్జి నిర్మాణం పైన పూర్తి స్ధాయిలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా 5 డ్రైన్లపైన బ్రిడ్జిలు మంజూరు అయ్యాయని తెలిపారు, జిల్లాలో 4 మేజర్ డ్రైన్లు, 22 మీడియం డ్రైన్లు, 111 మైనర్ డ్రైన్లు వున్నాయి మొత్తం అన్ని డ్రైన్లు 625 కిలోమీటర్లు వ్యాపించవున్నాయి. సాగునీటి కాలువలతోపాటు, డ్రైన్లకు కూడా అదే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. డ్రైనేజిల పూడికతీతో ఎప్పటికప్పుడు చేయపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. అందువల్ల డ్రైన్లపైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

అల్లూరు మండలంలో అలువాగు వాగుపైన ఒక బ్రిడ్జి ,పిల్లి వాగుపైన రెండు బ్రిడ్జిలు, చెంగల్ వాగుపైన ఒక బ్రిడ్జి, లు మంజూరు చేయడం జరిగింది. ఈ 5 బ్రిడ్జిలు నిర్మాణం పూర్తి అయితే వర్షాకాలం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. జిల్లా వ్యాప్తంగా మొదటి కారు 7 లక్షల 27 వేల ఏకరాలకు సాగునీరు ఇచ్చి పూర్తి స్ధాయిలో మొదటి కారు సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేయడం జరిగిందని లన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులను ,నీటి సంఘాల అద్యక్షులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రెండో కారులకు సంబందించి జిల్లాలో 4 లక్షల 47 వేల ఏకాలకు సాగునీరు ఇవ్వడం జరుగుతుంది. ఈనెల 4 వ తేది నుండి అన్ని కెనాల్స్‌కు నీరు విడుదల చేయడం జరిగింది. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాలువలన్ని కూడా చాలా వరకు పూడికతీయడం జరిగిందని ఆయన తెలియజేశారు. సాగునీరు పారుదలకు కూడా ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. ఈఈ శ్రీనివాసులు, డిఇ తారకరామారావు, బుచ్చి ఇరిగేషన్ డిఇ పెంచలయ్య, టిడిపినాయకులు ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, టిడిపినాయకులు వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వీక్షణలో గోనుపల్లిలో కలెక్టర్ విస్తృత పర్యటన

- గ్రామంలో పలు పనులు పరిశీలన





**రాపూరు, మే 21, ప్రభాతార్త** పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణతో కలసి రాపూరు మండలంలోని గోనుపల్లి పంచాయితీలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా పంచాయితీ పరిధిలోని రామకూరు చెరువులో వికసిత భారత్‌లో బాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రామకూరు గ్రామంలో నిర్మించిన సిమెంట్ రోడ్డు నాణ్యతను పరిశీలించారు. గోనుపల్లి సబ్ స్టేషన్‌ను పరిశీలించి, రైతులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోనుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. ఇందులో వస్తున్న వర్మికంపోస్టు ద్వారా రైతులకు మేలు జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి తాగునీటి ట్యాంకును పరిశీలించి, క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అక్కడే ఏర్పాటు చేసిన నీటి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అక్కడ వున్న గిరిజన కాలనీలో పర్యటించి వారి నుండి ప్రతి రోజు పంచాయితీలో చెత్తను సేకరిస్తున్నారా, లేదా, ప్రతి రోజు త్రాగునీరు అందుతుందా లేద అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక గిరిజన మహిళ తమకు ఇంటి స్ధలాలను, ఇళ్ళను ఇప్పించాలని కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ తప్పకుండా ఇంటి స్ధలలను, ఇళ్ళను ఆందిస్తామని హామీ ఇచ్చారు. అక్కడి నుండి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ అంగన్‌వాడీలో చిన్నారులతో కాసేపు సరధాగా గడిపారు. స్ధానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్ధులకు ప్రశంశా పత్రాలు, మెమోంటోలు పంపిణీ చేశారు. గ్రామ సచివాలయం వద్ద వున్న విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేసి అక్కడ ప్రజలకు కావలిసిన అన్ని మందులు వున్నాయా, లేదా అన్నవిషయాలు పరిశీలించారు. రైతు భరోసా కేంద్రంలో ఛాంపియన్ రైతులను అభినందించి పలవురు రైతులకు పియండిఎస్‌యు కిట్లను పంపిణీ చేశారు. రైతులతో మాట్లాడి వారికి రైతు భరోసా కేంద్రం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను ప్రత్యేక్షంగా తెలుసుకునేందుకు ఈ పల్లె వీక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నాటి పర్యటనలో గోనుపల్లి గ్రామంలో ఒక కోటి రూపాయిల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద 7 ట్యాంకులకు మరమత్తు చర్యలు చెపడుతున్నట్లు చెప్పారు. రాపూరు మండలంలోని గ్రామాలు వర్షాధార ప్రాంతాలు అయినందున సాగునీటికి, మంచినీటి వసతికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలోని నెల్లూరు జిల్లా పరిధిలోని మూడు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు రూ. 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గోనుపల్లి గ్రామంలో 9 లక్షల 49వేల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. పల్లె వీక్షణలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబందింత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, డిఆర్‌డిఎ పిడి నాగరాజు కుమారితో కలసి 49 మంది విఓఎలకు రూ. 7 లక్షల 39 వేల విలువైన 49 శ్యాంసంగ్ మొబైల్ పోన్లు అందించారు. గ్రామంలో బెల్టు దుకాణాలు వున్నాయన్న మహిళల పిర్యాధులతో అనధికార బెల్టు దుకాణాలను సాయంత్రం లోపు తోలగించాలని లేకుంటే తానే స్వయంగా వచ్చి వాటిని తొలగించాల్సి వుంటుందని హెచ్చరించారు. అనంతరం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా గోనుపల్లి పంచాయితీకి విచ్చేసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ధన్యవాధాలు తెలిపారు. రాష్ట ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. రానున్న రోజులలో మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ దందోలు వెంకటేశ్వర రెడ్డి, నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోషి అనూషా, ఆత్మకూరు డిఎస్పీ వేణు గోపాల్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ విజయ కుమార్, ఉపాధి హామీ పథకం పిడి శ్రీనివాస రావు, ఇరిగేషన్ ఇఇ బాబు రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ విజయ భాస్కర్, ఈఈ రెడ్డయ్య, ఎపిఎస్ఇబి ఈఈ నరేందర రెడ్డి, డిపిఓ వసుమతి, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, డియంహెచ్‌ఓ డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి హెనా సుజన్, రాపూరు తహశీల్దార్ లక్ష్మీనరసింహం, యంపడీఓ భవాని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ అంజనేయులు, యంఇఓ గుండవోలు శ్రీనివాసులు, పెద్ద ఎత్తున వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు వున్నారు.

# సంగం కొండపైన ఘోర రోడ్డు ప్రమాదం



**సంగం మే 21 ప్రభాతవార్త** సంగం కొండమీద ఎదురెదురుగా ఢీకున్న ఆటో ఆర్టీసి బస్సు ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ సలీమ్‌కి తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బస్సు ఢీకున్న వేగానికి ఆటో పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్నవెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనా స్ధలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోళ్ళ వ్యర్ధాలు తరలిస్తున్న 5 వాహనాలు సీజ్ చేసిన పోలీసులు



**బుచ్చి మే 21 ప్రభాతవార్త** అనధికారంగా కోళ్ళ వ్యర్ధాలు తరలిస్తున్న వాహనాలను బుచ్చిరెడ్డిపాళెం పోలీసులు పట్టుకున్నారు. నెల్లూరు నుండి జొన్నవాడ మీదుగా బుచ్చి వైపు వస్తుండగా జొన్నవాడ వద్ద ఒక వాహనాన్ని, దామరముడుగు వద్ద రెండు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కోళ్ళ వ్యర్ధాలు తరలించడం చట్ట రిత్యానేరమని ఎస్ఐ తెలిపారు. రైతులు సైతం చేపల మేతకు కోళ్ళ వ్యర్ధాలు వాడరాదని ఎస్ఐ సూచించారు.

# విద్యుత్ టవర్ల ఏర్పాటుతో నష్టపోయిన రైతులకు పరిహారం

- రూ.8.90లక్షల పరిహారం పొందిన ఐదుగురు రైతులు



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు వేదాయపాలెంలోని కార్యాలయం లో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన రైతులు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పరిహారం విడుదల విషయంలో ప్రత్యేక కృషి చేసిన సోమిరెడ్డి. పరిహారం పొందిన వారిలో ముత్తుకూరు మండలానికి చెందిన నల్లబాయి వెంకటయ్య రూ.3.05లక్షలు, నల్లబాయి సుబ్రహ్మణ్యం రూ.81250 నల్లబాయి సుబ్రహ్మణ్యం రూ.2.17 లక్షలు, నల్లబాయి రమణయ్య రూ.2.81 లక్షలు, దాసరి తిరుపాలు రూ.68182

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే 21, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.029టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 2500 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.495 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ఆనం





**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త- వైద్యం** చిత్తూరు జిల్లా కాణిపాకంలోకి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఆలయ మర్యాదలతో స్థానిక శాషనసభ్యులతో కలిసి స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకున్న మంత్రి ఆనం. దర్శనానంతరం ఆలయ అర్చకుల నుంచి వేదాశీర్వచనం స్వీకరించారు. భక్తులసేవార్ధం నూతనంగా నిర్మించిన వినాయకసదన్ అకామిడేషన్ బిల్డింగ్ ను స్థానిక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. రూ.14.74 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన వసతి గదులను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన దేవాదాయ శాఖ. కొత్తగా నిర్మించిన బ్లాకుల్లో 108 గదులు, ఆధునిక సౌకర్యాలతో భక్తులకు మెరుగైన వసతి ఏర్పాటు. రూ.2.10 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఫర్నిచర్, టెక్ ఫుడ్ పడకలు, సోఫాలు, డేనింగ్ టేబుల్స్ సదుపాయాలు ఏర్పాటు. ప్రతి గదిలో స్వామివారి ఫొటో ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించిన దేవస్థానం. భక్తులకు పరిశుభ్రమైన సౌకర్యవంతమైన వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు శాసనసభ్యులు జగన్‌మోహన్‌రాజు, దేవస్థానం పాలక మండల సభ్యులు దేవదాయశాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఇతర ప్రజా ప్రతినిధులు. అనంతరం ఆనం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 52 ఆలయాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించుచున్నామన్నారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని 116 ఆలయాలలో విస్తరింప చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో త్వరలో గోదావరి పుష్కరాలు, కృష్ణ పుష్కరాలు నిర్వహించుచున్నాము. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పురాతనమైన దేవాలయాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. అర్ధగిరి, మొగిలి ఆలయం టూరిస్టు హబ్‌గా అభివృద్ధిగా చేయడానికి చర్యలు చేపడుతున్నాం అన్నారు. కాణిపాక ఆలయంను విస్తృతంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు అమలు చేయుచున్నాను. అరగొండ చౌడేశ్వరాలయం ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి అపోలో దాతల సహకారంతో, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో త్వరలో పనులు చేపట్టడం జరుగుతుంది. వివిధ ఆలయాలలో 106 ఈవో పోస్టులు ఏపీపీఎస్ ద్వారా పరీక్షలు నిర్వహించి భర్తీ చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. వివిధ ఆలయాలలో పని చేసే ఉద్యోగస్తులకు వేతనాలు మంజూరు చేయడానికి ప్రస్తుతం త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

# ప్రతి కార్యకర్త టిడిపి అభిమాని మహానాడులో పాల్గొనాలి

- హైబ్రిడ్ మహానాడును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు



**కావలి, మే 21 ప్రభాతవార్త :** మే 27, 28, 29తేదీల్లో మంగళగిరిలోని టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన నియోజకవర్గ స్తాయిక్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులు టిడిపి నాయకులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మహానాడు కార్యక్రమ నిర్వహన, క్లస్టర్ వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యకర్తల భాగస్వామ్యం, డిజిటల్ ప్రసారాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో ప్రత్యేకంగా భారీ ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మంగళగిరి రాష్ట్ర టిడిపి కార్యాలయం జరిగే మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రతి కార్యకర్తకు చేరువ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం నుంచి మహానాడుకు ప్రత్యేక స్థానం ఉందని, పార్టీ సిద్దాంతాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రజాసమస్యలపై చర్చించే మహత్తరం వేదిక మహానాడు అని పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలో పార్టీశ్రేణులు సమన్వయంతో పనిచేసి పెద్దఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రసంగం, పార్టీ భవిష్యత్తు దిశా నిర్దేశం అభివృద్ధి కార్యాచరణపై చర్చలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

: గ్రామ అభివృద్ధిలో అందరం ఒక్కటే



**నెల్లూరు రూరల్, మే 21 ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సౌత్ మోపూరు గ్రామం రాజకీయ చైతన్యానికి మారుపేరుగా నిలుస్తోందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఎప్పటికీ తగాదాలకు దూరంగా, ఒక కుటుంబ వాతావరణంలో కలిసి ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. నేడు సౌత్ మోపూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన కర్మక్రతువుల భవనాన్ని జెడ్పీ ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఎక్కడా రాజకీయ విభేదాలు లేదా తగాదాలను ప్రోత్సహించలేదని తెలిపారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు పరిమితం కావాలని, అనంతరం గ్రామాభివృద్ధే అందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు. సౌత్ మోపూరు గ్రామంలో ఇంకా అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం కర్మక్రతువుల భవనాన్ని నిర్మించామని జెడ్పీ ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మంత్రి పర్యటన నేడే



**ఆత్మకూరు, మే 21, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఉదయం 10.30గంటలకు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ, రూరల్ వాటర్ సప్లై, మున్సిపల్ శాఖాధికారులతో సమీక్ష నిర్వహిస్తారని, మధ్యాహ్నం 3గంటలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులకు సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని, 3.30గంటలకు ఆత్మకూరు మున్సిపాల్టీ, రూరల్ మండల టిడిపి నాయకులు, మండల స్థాయి, క్లస్టర్ , యూనిట్ , బూత్‌స్థాయి కన్వీనర్లు, కో-కన్వీనర్లతో నిర్వహించే ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారని కావున సంబంధిత బాధ్యులందరూ తప్పక పాల్గొనాలని మంత్రి క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## టీబీపై అవగాహనే రక్షణ బాధితులకు అండగా అబైడింగ్ హోప్ ట్రస్ట్

## : 30 మంది టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ




**నెల్లూరు రూరల్, మే 21 ప్రభాతవార్త:** కొండాయ పాలెంలో అబైడింగ్ హోప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 30 మంది టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. టైటస్ నిర్మల్ కుమార్ పాల్గొని టీబీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025 సంవత్సరంలో 65 వేలకుపైగా టీబీ కేసులు నమోదయ్యాయని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. పోషకాహార లోపం, పొగ త్రాగడం, మద్యం సేవించడం, గాలి ప్రసరణ సరిగా లేని ఇళ్లలో నివసించడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి కారణాలు టీబీ వ్యాప్తికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. టీబీని దాచవద్దు - వెంటనే పరీక్షలు చేయించుకొని పూర్తి చికిత్స తీసుకోవాలి. సరైన సమయంలో చికిత్స అందితే టీబీ పూర్తిగా నయం అవుతుంది" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పెట్ల జోషువా కిషోర్ మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, ఛాతీలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందితే టీబీ వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, వేణు, మహీధర్తో పాటు ప్రభుత్వ టీబీ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై నల్లపరెడ్డి దిశానిర్దేశం



**విడవలూరు, మే 21 ప్రభాతవార్త:** విడవలూరు నూతన కమిటీ సభ్యులతో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజలతో మమేకం కావడం, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయడం వంటి అంశాలపై నాయకులు, నూతన కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుడు వీరి చలపతిరావు, కోవూరు నియోజకవర్గ పరిశీలకుడు కొండూరు అనిల్‌బాబు, వైసీపీ సీనియర్ నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం రూరల్ మండల అధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ వర్ధంతి వేడుకలు



**వింజమూరు, మే 21, ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి సైన్స్ అండ్ టెక్నాలజీ సృష్టికర్త అయిన స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహి ంచారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి వింజమూరు మండల కన్వీనర్ జగదీశ్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక గ్రంధాలయ శాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భారత ప్రధానిగా ఎన్నికైన వ్యక్తి అని ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ పెరంబుదూరులో ఆత్మహుతి దళానికి బలైపోయారని తెలిపారు. రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రిగా రావడం శాస్త్ర సాంకేతిక రంగాలకు పితామహుడుగా నిలవడం అభినందనీయమన్నారు. ఆయన అనేక సంస్కరణను ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కోసం కృషి చేశారన్నారు. ఐటీ రంగానికి పితామహునిగా శాస్త్ర సాంకేతిక రంగానికి ఆర్థిక అనేక సంస్థను చేసిన వ్యక్తిగా కొనియాడారు. యువతకు 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం అదే విధంగా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించేందుకు కృషి చేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా దేశమైన భారతదేశానికి ప్రధాని కావడం ఆయనలోని మేధాతనానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. ఆయన హయాంలోనే శాస్త్ర సాంకేతిక రంగం విస్తరించిందని తెలిపారు. బడుగు ,బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కన్వీనర్ జగదీశ్‌రెడ్డి, గ్రంధాలయాధికారి జ్యోతి, కొండయ్య, వజ్రమ్మ, ఎన్.ఓబుల్‌రావు తదితరులు ఉన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

## గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీళ్ళు ఇవ్వండి



**కలువాయి మే 21ప్రభాతవార్త :** కూతదూరంలో పెన్న పరవళ్ళు తొక్కుతున్నా. గుక్కెడునీటితో గుంతు తడుపుకోలేక పోతున్నామని పెన్నబద్వేల్ మహిళలు నడి ఎండలో ఖాళీ బిందెలతో. సార్ ! త్రాగునీరు ఇవ్వండి అంటు ఆందోళనకు దిగారు. మండలంలోని పెన్నబద్వేల్‌లోని ఎస్సీ కాలనీ నందు మహిళలు గ్రామంలో నిర్వహించిన వనమంత్ వన్ విలేజ్ కార్యక్రమానికి హాజరైన అధికారుల ముందు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో నీటి సమస్యతో నానా అవస్థలు పడుతున్నామంటు మహిళలు మొరపెట్టుకున్నారు. గత 4 సంవత్సరాల నుండి త్రాగునీరు సక్రమంగా లేక నానా అవస్థలు పడుతున్నామని వారు వాపోయారు. ప్రస్తుతం పాలకులైనా స్పందించి త్రాగునీటి కష్టాలు తీరాస్తారని ఆశించిన ఫలితం కనబడడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే త్రాగునీటి సమస్య కొనసాగుతుందని గ్రామ పెద్దలు విమర్శించారు. అదేవిధంగా కలువాయిలోని యాదవ్‌పాళెంలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కారు.

## 25నరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు



**బుచ్చి మే 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంఘం బుచ్చిరెడ్డిపాళెం తాలూకా యూనిట్ ఎన్నికలు ఈనెల 25న సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు బి.కిరణ్‌కుమార్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం తాలూకా యూనిట్‌లో పరిధిలోని,సంఘం ,దగదర్తి, మండలాలలోని సంఘం సభ్యులు తప్పక హాజరు కావాలని వారు కోరారు. స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలలో తమ సంఘం నాయకులను ఎన్నుకోవాలని కోరారు.

## మాకు చేపలు పట్టుకొనే హక్కు కల్పించండి సార్



**నెల్లూరు కలెక్టరేట్, మే 21, ప్రభాతవార్త :** వల్లూరు చెరువులో చేపలు పట్టుకునే హక్కు కల్పించాలంటూ ముత్తుకూరు మండలం బండ్లపాలెం వల్లూరు గ్రామాల దళితులు జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. గురువారం కలెక్టరేట్ కి వచ్చిన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా 400 కుటుంబాల వారం వల్లూరు చెరువులో చేపలు పట్టుకొని జీవిస్తున్నామన్నారు. బండ్లపాలెం ఆది ఆంధ్ర ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ కింద రిజిస్టర్ కాబడ్డ వల్లూరు చెరువులో చేపలు పట్టుకుంటూ సొసైటీకి సంబంధించి మత్స్య శాఖ వారికి చెల్లించాల్సిన పన్నులు శిస్తులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామన్నారు. మత్స్య శాఖ వారు 2024లో చెరువులో వదిలిన చేప పిల్లలను 2025లో తాము పట్టుకోవాల్సి ఉండగా జల వనరుల శాఖ అధికారులు ఆ చెరువుకు నీటిని వదిలారన్నారు. దీనితో 400 కుటుంబాల జీవనోపాధి దెబ్బతినిందన్న బండ్ల పాలెం వల్లూరు గ్రామాల దళితులు ఈ విషయాన్ని పలుమార్లు అధికారులు తీసుకువెళ్లినా ఫలితం కనబడలేదన్నారు. పంటలు సాగు చేసుకునేందుకు కాలువల ద్వారా నీటిపారుదల ఉన్నప్పటికీ చెరువుకు అక్రమంగా నీటిని వదిలారు అన్న వారు దీనితో తమకు తీవ్రమైన నష్టం కలిగిందన్నారు. జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వల్లూరు చెరువులో తాము చేపలు పట్టుకునేలా చూడాలన్నారు.

## నెల్లూరులో భారీ ఇంటి దొంగతనం

- 12 రోజుల్లో కేసు ఛేదించిన చిన్న బజార్ పోలీసులు - రూ. 15.54 లక్షల సొత్తు రికవరీ






**నెల్లూరు క్రైం, మే 21, ప్రభాతవార్త:** నగరంలోని మనుమసిద్ది నగర్ 10వ వీధిలో ఇటీవల జరిగిన భారీ ఇంటి దొంగతనం కేసును చిన్న బజార్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. కేసు నమోదైన కేవలం 12 రోజుల వ్యవధిలోనే నిందితులను గుర్తించి, అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.15.54 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను చిన్న బజారు సీఐ సిహెచ్ కోటేశ్వరరావు గురువారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 8వ తేదీన మనుమసిద్ది నగర్‌కు చెందిన బాధితుల కుటుంబ సభ్యులు శుభకార్యం నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదనుగా చూసుకుని గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువాలను తెరిచి, అందులోని రూ. 10,000లు నగదుతో పాటు 94 గ్రాముల బంగారు ఆభరణాలు, 89 గ్రాముల వెండి వస్తువులు వెరసి మొత్తం మొత్తం సుమారు రూ. 20 లక్షలు విలువ చేసే సొత్తును దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష ప్రత్యక్ష పర్యవేక్షణలో చిన్న బజార్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ సి.హెచ్. కోటేశ్వరరావు నేతృత్వంలోని బృందం రంగంలోకి దిగింది. ఈ క్రమంలో ఈ తరహా నేరాలకు పాల్పడే నిందితుల వివరాలు సేకరించింది. ఈ క్రమంలో నెల్లూరు జిడ్కో గృహ సముదాయం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న జనార్ధన్ రెడ్డి కాలనీకి చెందిన షేక్ ఖాదర్, మర్రి అశోక్‌లను పోలీస్ బృందం అదుపులోకి తీసుకుంది. ముద్దాయిలను విచారించగా తామే ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి రూ. 5,04,000లు నగదు, 94.540 గ్రాములు బంగారు ఆభరణాలు, 89 గ్రాముల వెండి, రూ. 50 వేల విలువైన సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన సీఐ సిహెచ్ కోటేశ్వరరావు, ఎస్ఐలు ఏ.అయ్యప్ప, షేక్ అబ్దుల్ రజాక్, హెడ్ కానిస్టేబుళ్లు జె. సురేష్ బాబు, ఎస్‌డి నజ్మల్ హుస్సేన్, కానిస్టేబుళ్లు ఎస్‌వి శ్యాం ప్రసాద్, ఎం. సుబ్బారావు, పిహెచ్ కె. వర్ధన్, ఎస్‌కె రసూల్, ఏఆర్ కానిస్టేబుళ్లు షేక్ నాయబ్ బాష, డి. మల్లికార్జునలను ఎస్పీ తదితర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. నిందితులను రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించారు.

## భక్తిశ్రద్ధలతో పెంచలకోనకు 70 మంది భక్తుల పాదయాత్ర



**పొదలకూరు, మే 21, ప్రభాతవార్త :** భక్తి భావం, ఆధ్యాత్మిక చైతన్యంతో పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామం నుంచి 70 మంది భక్తులు గురువారం సాయంత్రం పెంచలకోనకు పాదయాత్రగా బయలుదేరారు. గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొనగా మహిళలు, పురుషులు,యువకులు, చిన్నారులు ఉత్సాహంగా ఈ యాత్రలో పాల్గొ న్నా రు. పాదయాత్ర ప్రారంభానికి ముందు గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం "గోవిందా.. గోవిందా జై నరసింహ నామస్మరణల మధ్య భక్తులు కాలినడకన పెంచలకోన దిశగా ప్రయాణం ప్రారంభించారు. యాత్రకు బయలుదేరిన భక్తులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ తాగునీరు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తమ గ్రామ ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. పెంచలకోనలో వెలసి ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామిని శనివారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటామని పేర్కొన్నారు.

## దక్షిణ భారత తొలి సాంకేతిక సదస్సుతో జాతీయ స్థాయిలో

## నెల్లూరు గుర్తింపు విద్యుత్ రంగ భవిష్యత్‌పై నిపుణుల మేధోమథనం




**తోటపల్లి గూడూరు, మే 22, ప్రభాతవార్త :** భారత తాప విద్యుత్ రంగ అభివృద్ధికి కీలకంగా నిలిచే నియంత్రణ, కొలతలు, స్వయంచాలక వ్యవస్థలపై దక్షిణ భారతదేశంలో తొలిసారిగా నిర్వహించిన ప్రత్యేక సదస్సు నెల్లూరుకు జాతీయ స్థాయి గుర్తింపును తీసుకొచ్చింది. దేశంలోని ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రెండు రోజుల సదస్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ముప్పైకి పైగా విద్యుత్ సంస్థలు, పరికరాల సరఫరా సంస్థలకు చెందిన వంద యాభై మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఆధునిక నియంత్రణ వ్యవస్థలు, సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు ఆధారిత నిర్వహణ, విద్యుత్ గ్రిడ్ స్థిరీకరణ, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి అంశాలపై నిపుణులు సాంకేతిక చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్యుత్ సంస్థ తాప విభాగం ప్రాజెక్టుల సంచాలకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ కేంద్రాలు అధిక సామర్థ్యంతో పాటు భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం పెరిగిందన్నారు. ఇలాంటి సమయంలో విద్యుత్ రంగ నిపుణులు ప్రత్యక్షంగా చర్చించే వేదికలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సంస్థ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ భారత ఇంధన భద్రతలో తాప విద్యుత్‌కు ఇంకా కీలక పాత్ర ఉందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, బలమైన రక్షణ వ్యవస్థలను స్వీకరించిన సంస్థలే భవిష్యత్‌లో ముందంజలో నిలుస్తాయని తెలిపారు. కీలక మౌలిక వసతులపై ప్రపంచ స్థాయి చర్చలు మహానగరాల్లో మాత్రమే కాకుండా పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో జరగాలని ఉద్దేశంతో నెల్లూరును వేదికగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

## విద్యామిత్ర కిట్ స్టాక్ పాయింట్లను పరిశీలించిన సుధీర్‌బాబు



**కలువాయి మే 21ప్రభాతవార్త :** విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్స్‌కు సంబందించి మండల స్టాక్ పాయింట్లను స్థానిక బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు ఏర్పాటు చేయగాజిల్లా సమగ్ర శిక్షా విద్యా విషయక పర్యవేక్షణాధికారి జి సుధీర్‌బాబు జిల్లా సమగ్ర శిక్షా సహిత విద్యా కో ఆర్డినేటర్ ప్రసాద్‌రావులు గురువారం సందర్శించి పరిశీలించారు. ఏ విధంగా స్టాక్ పాయింట్ నందు నిలువ భద్ర పరుస్తున్నారని విషయంపై క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్‌ను, మండల విద్యాసామాగ్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలువాయి మెయిన్ ప్రాథమి పాఠశాల నందు నూతన భవిత సెంటర్ భవన నిర్మాణానికిఅవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో సిఆర్ఎంటిలు నాగేశ్వరరావు,శ్రీహరి,వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ సిబ్బంది, యానాదయ్య,బాలకృష్ణ, విశ్వనాద్ తదితరులున్నారు.

## తెలంగాణ ఇటుక బట్టీల నుంచి విముక్తి పొందిన గిరిజన కుటుంబాలు



**తోటపల్లి గూడూరు, మే 21, ప్రభాతవార్త:** తోటపల్లి గూడూరు మండలానికి చెందిన గిరిజన కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలోని ఇటుక బట్టీల వద్ద వెట్టిచాకిరిలో మగ్గుతున్నట్లు సమాచారం అందడంతో అధికారులు స్పందించారు. మండలంలోని వరి గొండ, నక్కవారిపాలెం, వరకవిపూడి, పాతపట్టపుపాలెం, వెంకన్నపాలెం గ్రామాలకు చెందిన పలువురు కూలీలు కుటుంబాలతో కలిసి ఇటుక బట్టీల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు గుర్తించారు. దీనిపై ప్రత్యేక చర్యలు చేపట్టిన అధికారులు మొత్తం 17 కుటుంబాలకు చెందిన 55 మందిని రక్షించి స్వగ్రామాలకు తరలించారు. బాధితులను సురక్షితంగా మండలానికి తీసుకువచ్చి అవసరమైన సహాయ చర్యలు చేపట్టినట్లు సమాచారం. గిరిజన కుటుంబాలు మళ్లీ వెట్టిచాకిరికి గురికాకుండా పునరావాసం, ఉపాధి అవకాశాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి



**పొదలకూరు, మే 21, ప్రభాతవార్త :** మండలంలోని బత్తులపల్లి గ్రామ అటవీ సమీపంలో కోడిపందాల స్థావరంపై గురువారం సాయంత్రం ఎస్ఐ హనీఫ్ తమ సిబ్బందితో కలిసి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు, రెండు కోడి పుంజులను, రెండు ద్విచక్ర వాహనాలను, రెండు వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యుత్ వినియోగదారులు సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తాం

: ఎస్.ఈ. కె. రాఘవేంద్రం

: విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినియోగదారులు మీ కరెంటు బిల్లు అడుగుబాగాన సంబంధిత ఏఈ నెంబర్ ఉంటుంది, అత్యవసరమైతే కాల్ చేయవచ్చు

: గోనుపల్లి 33 కెవి ప్రత్యామ్నాయ పనులకు అటవీ అనుమతుల సమస్య పరిష్కారం





**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లాలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని APSPDCL సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు. ఈ రోజు నెల్లూరు విద్యుత్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్, హై వోల్టేజ్ లేదా ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

❖ ప్రతి వినియోగదారుడి కరెంటు బిల్లులో అడుగు భాగంలో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఫోన్ నంబర్ ముద్రించబడి ఉంటుందని, ఆ నంబర్‌కు నేరుగా ఫోన్ చేస్తే అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అదేవిధంగా సంబంధిత ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు సమాచారం అందించినా సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు ఫోన్ నంబర్ల కోసం వేరే ఎక్కడా వెతకాల్సిన అవసరం లేదని, అవసరమైన సమాచారం మొత్తం కరెంటు బిల్లులోనే అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

❖ అలాగే ఈ రోజు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నిర్వహించిన పల్లె వీక్షణ" కార్యక్రమంలో విద్యుత్ శాఖకు సంబంధించిన పలు సమస్యలపై చర్చ జరిగినట్లు ఎస్.ఈ. తెలిపారు. ఇందులో భాగంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గోనుపల్లి 33 కెవి ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ పనులు అటవీ శాఖ అనుమతుల సమస్య కారణంగా నిలిచిపోయిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. దీనిపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వెంటనే స్పందించి అటవీ శాఖ డీఎఫ్‌వోతో మాట్లాడి సంబంధిత సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. దీంతో రెండు నుంచి మూడు రోజుల్లో గోనుపల్లి 33 కెవి ప్రత్యామ్నాయ లైన్ పనులు తిరిగి ప్రారంభం కానున్నాయని ఎస్.ఈ. వెల్లడించారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ కి విద్యుత్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు శాఖ కట్టుబడి పనిచేస్తోందని ఎస్.ఈ.కె.రాఘవేంద్రం తెలిపారు.

## చురుకుగా ఆర్టీసీ బస్ స్టేషన్ అభివృద్ధి పనులు

## పనులను పరిశీలించిన నెల్లూరు ఆర్టీసీ జోన్ ఈఈ



**పొదలకూరు, మే 21, ప్రభాతవార్త** ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై వెలవెలబోయిన పొదలకూరు ఆర్టీసీ బస్ స్టేషన్‌కు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. బస్ స్టేషన్ పరిసరాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల మెరుగుదల పనులు వేగంగా సాగుతుండటంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి మా బస్టాండ్‌కు మంచి రోజులు వచ్చినట్టే అంటూ ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మితమైన ఈ బస్ స్టేషన్ ఒకప్పుడు పొదలకూరు ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. అయితే కాలక్రమేణా సరైన సంరక్షణ లేకపోవడం, అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో బస్ స్టేషన్ నిరుపయోగంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో పొదలకూరు పంచాయతీ బస్టాండే దిక్కుగా మారింది. ఆర్టీసీ బస్ స్టేషన్ లో ప్రయాణికులు ఎవరూ ఉండకపోవడంతో బస్ స్టేషన్ లోకి బస్సులు కూడా వచ్చేవి కావు. ఈ పరిస్థితిని గుర్తించిన ఆర్టీసీ అధికారులు ఇటీవల బస్ స్టేషన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి స్వయంగా బస్ స్టేషన్‌ను పరిశీలించి, ప్రజల సహకారంతో దీన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు పనులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గురువారం నెల్లూరు ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు బస్ స్టేషన్‌ను సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రూ.15 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా బస్ స్టేషన్‌ను తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. బస్సుల రాకపోకలకు అనువుగా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రయాణికులు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెల్లూరు ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ సుభాషణం, సైట్ ఇంజనీర్ సత్యనారాయణ, ఆర్టీసీ బస్ స్టేషన్ స్థలం లీజు కాంట్రాక్టర్ ఆత్మకూరు వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూకంరెడ్డి ఉత్తరక్రియల్లో పాల్గొన్న మేకపాటి



**మర్రిపాడు,మే21,ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని ఆహేరిప్రాంతంలో సిఆర్‌పిఎఫ్ 9వ బెటాలియన్ ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఇటీవల స్వర్గస్తులైన మర్రిపాడు మండలంలోని సింగనపల్లి గ్రామానికి చెందిన నూకంరెడ్డి శేఖర్‌రెడ్డి ఉత్తర క్రియల్లో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. నూకంరెడ్డికి ఘన నివాళులర్పించారు. వారి ఆత్మ కూరు శాంతి చేకూరాలని , వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. అనేక సంవత్సరాల నుండి నూకంరెడ్డి కుటుంబంతో తమకు అనుబంధం ఉందని, వారి కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## అమృతధారకు మళ్లీ ఊరట

: ప్రభాతవార్త కథనానికి స్పందించిన అధికారులు.. : నేటి నుంచి తాగునీటి సరఫరా



**విడవలూరు,మే21ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమృతధార వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ బిల్లుల బకాయిల కారణంగా కరెంటు సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి సేవలు ఆగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో "అమృతధారకు కరెంటు కోత.. తాగునీటి కోసం గ్రామస్తుల కష్టాలు" అనే శీర్షికతో ప్రభాతవార్తలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, స్థానిక నాయకులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ బకాయిల సమస్య పరిష్కారం, ప్లాంట్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా పునఃప్రారంభంపై చర్చించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అమృతధార వాటర్ ప్లాంట్‌ను గ్రామ పంచాయతీకి అనుసంధానం చేసే అంశంపై సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమృతధార వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం నుంచి తిరిగి ప్రారంభించి యథావిధిగా నీటి సరఫరా అందుబాటులోకి తీసుకువస్తామని ప్రజాప్రతినిధులు వెల్లడించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నారాయణ నేత్ర జ్యోతి ద్వారా 3812 మందికి

## ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు నగరంలోని మూడో మైలు సాదా వారి సెంటర్లో గురువారం నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కంటి వైద్యులు విజయలక్ష్మీ, వెంకట రమణ ఆధ్వర్యంలో నారాయణ నేత్ర జ్యోతి కార్యక్రమం భాగంగా ప్రజలకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 7192 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 3812 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశామన్నారు. 233 మందికి సర్జరీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరులో బురిడీ కొట్టిస్తున్న సైబర్ కేటుగాళ్ళు



**ఆత్మకూరు,మే21,ప్రభాతవార్త:** ఆత్మకూరు లో గత మూడురోజులుగా పలు వురు మహిళలకు తాము సచివాలయం నుండి ఫోన్ చేస్తున్నామని , ప్రతి మహిళకు 1500 అనే రాష్ట్ర ప్రభుత్వ పథకానికి ఎంపికయ్యారని ఆన్‌లైన్ చేసేందుకు డబ్బు చెల్లించాలంటూ కొంతమంది నుండి డబ్బులు తీసుకున్నారని ఈవిషయం ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ దృష్టికి వచ్చిందని దాంతో ఆయన స్పందిస్తూ ఆత్మకూరు సచివాలయం నుండి ఫోన్ చేస్తున్నాము, మహిళలకు 1500రూపాయలు వస్తాయని చెబితే నమ్మ వద్దని అదంతా అబద్ధమని కమీషనర్ తెలిపారు. ఇటువంటి ఫోన్ కాల్స్ వస్తే సైబర్ నేర విభాగపు 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని గంగాప్రసాద్ తెలిపారు. కావున ఆత్మకూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రావీణం ఉండాలి



**మర్రిపాడు,మే21,ప్రభాతవార్త:** బాల్యం నుండే విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో తమ ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని మర్రిపాడు లైబ్రేరియన్ నారాయణరావు పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో ఆయన విద్యార్థులకు నీటి కథలు చదడం, వినిపించడం, అబ్రివేషన్స్, గణిత పజిల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల సృజనాత్మకతలో భాగంగా వివిధ ఆకారాలను పెయింటింగ్ వేయించారు. మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో సెన్సెస్ సూపర్‌వైజర్లకు సమావేశం



**మర్రిపాడు,మే21,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం సెన్సెస్ సూపర్‌వైజర్లకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 21 నుండి 25వ తేదీ వరకు సంస్థాగత గృహాలకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, 26నుండి30వ తేదీ వరకు డోర్‌లాక్,ఖాళీ ఇళ్ళకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మర్రిపాడు మండలంలో సంస్థాగత నివాసాలు ఇప్పటికే పూర్తయినందున 21నుండి25వ తేదీ వరకు డోర్ లాక్, ఖాళీ ఇళ్ళ గణన స్పెషల్ డ్రైవ్ చేపట్టబోతున్నామన్నారు. కావున సూపర్‌వైజర్లందరూ ఎన్యుమరేటర్లతో మాట్లాడి హెచ్‌ఎల్‌బి వారీగా ఎన్ని డోర్‌లాక్‌లు, ఖాళీ గృహాలు గుర్తించారో వెరిఫై చేసి వాటన్నింటిని గణనలోకి వచ్చేలా చూడాలన్నారు. లేనిచో రిమార్కులు వ్రాయాలన్నారు. ఏదైనా కొత్త ఇళ్ళు చేర్చడం లేదా తొలగించడం జరిగితే అప్‌డేట్ చేసిన మ్యాప్‌ను సంబంధిత సూపర్‌వైజర్ సంతకంతో ఈనెల 25వ తేదీలోపు తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## లోవోల్టేజీ సమస్యలు పరిష్కారం..ఏడి చిన్నయ్య



**కోట,మే 21 ప్రభాతవార్త :** కోట విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని లోవోల్టేజీ సమస్యలను పూర్తి చేశామని సబ్‌డివిజన్ ఏడి చిన్నయ్య చెప్పారు. ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడారు. వేసవి నేపథ్యంలో కాలిపోయిన టాన్స్ పార్మర్ల స్దానంలో కోత్తవి 24 గంటల లోపాలే ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మండలంలో విద్యుత్ సమస్య వలన రైతులు ఎక్కడ ఇబ్బందులు పడటం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైన విద్యుత్ సమస్యలు ఉంటే తన దృష్ట్యాకి తీసుకొని రావచ్చున్నారు. వేసవి నేపద్యంలో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో తమ సిబ్బంది 24 గంటలు పని చేస్తున్నారని చెప్పారు.

## తూపిలి బ్రదర్స్‌కు ఎమ్మేల్యే పరామర్శ



**కోట,మే 21 ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తూపిలిరాధకృష్ణారెడ్డి పెద్దమ్మ దేవమ్మ ఇటివల మృతి చెందారు.ఆమేరకు గురువారం గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ రాధకృష్ణారెడ్డి నివాసంకు వేళ్లారు అక్కడ దేవమ్మ చిత్ర పటానికి నివాళిర్పించారు. ఈ సందర్భంగా తూపిలి రాధకృష్ణారెడ్డిని రామచంద్రారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట జిలీల్ ఆహ్మద్,నెల్లూరు మోహన్‌రెడ్డి, కె.మధుయాదవ్,షంషద్దీన్, సురేష్, నౌసాద్,తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల డాక్టర్ శివాజీరావు



**కోట,మే 21 ప్రభాతవార్త :** పేద ప్రజల డాక్టర్‌గా డాక్టర్, శివాజీరావు 40 సంవత్సరాలపైగా కోట మండలంలో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారని పలువురు పేర్కొన్నారు. శివాజీరావు 15 వ వర్ధింతిని పురస్కారించుకుని గురువారం స్దానిక ప్రజా వైద్యశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు నివాళ్ళిరించారు. ఈసందర్భంగా గంగపట్నం భాలకృష్ణారెడ్డి రమేష్,ఆనందమూర్తి మాట్లాడుతూ ఆయనకు వచ్చిన సంపాదనలో కొంత మేర డిపాజిట్ చేసి ఆవడ్డీతో ప్రతిభ కలిగిన పేద విద్యార్దులకు నగదు ప్రోత్సహం కింది ఇచ్చేవారని వారు గుర్తు చేశారు.

## వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో కనీస నైపుణ్యం కూడా లేదని ఆసరా సంస్థ వెల్లడించింది. నాటి వైసీపీ ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిన అర్థం, పర్థం లేని సంస్కరణలు వలన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన పాటలు చెప్పే వారే లేకుండా పోయారు. ఇటువంటి సమయంలో 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను చక్కదిద్ది, మన విద్యార్థులకు భవిష్యత్తుకు మంచి పునాది వేయాలనే ఉద్దేశంతో నారా లోకేష్ విద్యశాఖను చేపట్టారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి బాధ్యతలు చేపట్టిన ఈ రెండు సంవత్సరాల కాలంలో విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చారు. మెగా డీఎస్సీని నిర్వహించి దాదాపు 16,347 పోస్టులను భర్తీ చేశారు. మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేశారు. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన ఉచిత పుస్తకాలు, కిట్స్ పాఠశాలలకు చేర్చే విధంగా చర్యలు తీసుకున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 100 రోజుల ప్రణాళికను అమలు చేశారు. దీంతో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. మంత్రి లోకేశ్ కృషితో 12ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి. ఇంటర్ 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా 10వ తరగతి ఫలితాలలో కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యధిక మార్పులు సాధించి కార్పొరేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ధీటుగా ఫలితాలు సాధించారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు బోధనకు అవసరమైన ఉపాధ్యాయులును నియమించడంతో పాటు యోగా, క్రీడలు, నైతిక విలువలుతో కూడిన తరగతులు నిర్వహిస్తున్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## ఆధార్ సేవలకు కొడవలూరులో కొత్త చిరునామా



**కొడవలూరు, మే 21:**కొడవలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో వెంకట సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇకపై ఆధార్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అన్ని సేవలు పొందవచ్చని తెలిపారు.ఈ ఆధార్ కేంద్రం ద్వారా కొత్త ఆధార్ నమోదు, అడ్రస్ మార్పు, మొబైల్ నంబర్ అప్డేట్, బయోమెట్రిక్ నమోదు తదితర సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.గ్రామంలోనే ఆధార్ కేంద్రం ప్రారంభం కావడం సంతోషకరమని స్థానిక నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి నసీమా, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు షేక్.జిలాని భాష, పంది శ్రీనివాసులు, కోవూరు వెంకీ, షేక్ బాషి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**బిట్రగుంట మే 21 ప్రభాతవార్త** బోగోలు మండల కన్వీనర్ మద్దిపోయిన వీరరఘు యాదవ్ మృతి చెందినట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు, విశ్వనాథరావుపేట బిట్టు2 ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందర్ రాజ్ బుధవారం రాత్రి బిట్రగుంట పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు చేసారు. మంగళవారం అర్ధరాత్రి సమయం లో సోషల్ మీడియా లో 79955036352ఫోన్ ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసినందువల్ల కుటుంబ సభ్యులు మానసికంగా గురి అవుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**కోవూరు, మే21 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెద్దపడుగుపాడు గ్రామానికి చెందిన షేక్ రసూల్ బాషా కుమారుడు షేక్ జాఫర్, నూర్ ఏ చష్మిల కళ్యాణ మహోత్సవం గురువారం రంగనాయకుల పేటలోని మాదాల బాల తిమ్మయ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి, పీఏసీ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, కవరగిరి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛరథంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం



**కోవూరు, మే21 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం స్వచ్ఛరథంపై గ్రామ సచివాలయంలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛరథం కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో క్రమం తప్పకుండా తిరుగుతుందని, దీనిని ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. వారి దగ్గర ఉన్న పొడి చెత్తను స్వచ్ఛరథంకు అందజేసి తద్వారా ఇంటికి ఉపయోగపడే వస్తువులను కొనుగోలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు పంచాయతీ ప్రత్యేకాధికారి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉద్యోగులు ఉన్నారు.

## సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మౌనికను ఆదర్శకంగా తీసుకోవాలి



**కోవూరు, మే21 ప్రభాతవార్త :** సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తూ టి. మౌనిక గ్రంథాలయంపై ఉన్న ప్రత్యేకమైన మక్కువతో గురువారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా రెండు సీలింగ్ ఫ్యాన్లను లైబ్రేరియన్ సురేందర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాలను చిన్నారుల సద్వినియోగం చేసుకుం టున్నాం న్నారు. గ్రంథాలయంపై ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో మౌనిక ఫ్యాన్లను అందజేయడం అభినందనీయమని, ఈ సందర్భంగా ఆమెను చిన్నారుల సమక్షంలో శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి, ఐ. భాస్కర్‌రావు, ఎస్‌కే రంతుల్లా పి. నారాయణరావు, నరేంద్ర, తదితరులు ఉన్నారు.

## కావలి వడ్డిపాలెంలో కార్డెన్ సెర్చ్



**కావలి, మే 21 ప్రభాతవార్త :** కావలి వడ్డీపాలెం పలు ప్రాంతాలలో గురువారం ఒకటవ పట్టణ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించి ప్రతి ఇంటిలో సోదాలను నిర్వహించి మాదకద్రవ్యాలు, మారణాయుదాలు ఉన్నాయా అని పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు కావలి డిఎస్‌పి వెంకటరమణ సూచనలతో కార్డెన్‌సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. రౌడీషీటర్లను పిలిచి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించడం జరిగిందన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలపై వార్డు ప్రజకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ ఎస్‌ఐలు సుమన్, ఖాసీం, కావలి ఒకటవ,రెండవ పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కావలిలో వివాహిత ఆత్మహత్య



**కావలి, మే 21 ప్రభాతవార్త :** కావలి ఇస్లాం పేటలో నివాసముంటున్న కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంకు చెందిన పోంకు రుచిత (32) గురువారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డింది. బంధువులు, కుటుంసభ్యుల కథనం మేరకు చింతపాలెం గ్రామానికి చెందిన కిరణ్ కుమార్‌తో వివాహమై 15ఏళ్ళు అయిందని వీరికి ఇద్దరు పిల్లులు కలరన్నారు. రుచిత కూరగాయల వ్యాపారం చేసేదని, భర్త సంపాదన లేకపోయినా మద్యంకు బానిస అయి రోజూ భార్యను కొదుతుండేవాడని తెలిపారు. భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడి ఉంటుందని పేర్కొన్నారు. సంఘటన తెలుసుకొన్న డిఎస్‌పి వి.రమణకుమార్, సిఐ ఫిరోజ్‌లు ఏరియా వైద్యశాలలోని మార్చురీలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశ్నలు32.. అడిగేది ఒకటీ.. రెండు !

**కోట,మే 21 ప్రభాతవార్త :** జిల్లాలో గృహగణన జోరుగా జరుగుతోంది. గణకులు ఇంటింటికి వెళ్లి సెన్సస్ విభాగం రూపొందించిన ప్రశ్నలకు సమాధానాలు రాబట్టి వివరాలను నమోదు చేయాల్సి ఉంది. మొత్తం 32 ప్రశ్నలుంటాయి. అయితే ఒక్క పట్టుమని పది నిమిషాలు నిలబడిన దాఖలాలు లేవు. ఒక్కటి,రెండు అడిగి.ఇంటి తీరును చూసి లోపల ఏమేం ఉంటాయో ఊహించి నమోదు చేస్తేస్తున్నారన్న విమర్శలున్నాయి.నిజాలు చెప్పట్టేదు ఎవరింటి తలుపు తట్టినా,వారి నుంచి నిజాలు బయటకు రాని పరిస్దితి నెలకొందని కొందురు గణకులు చెబుతున్నారు. ఏ సదుపాయాలున్నాయో తెలియజేయడానికి నిరాకరిస్తున్నారు. దీంతో పక్కా నమోదు ప్రశ్నర్ధకంగా మారింది. మరో పక్క వేసవి నేపద్యంలో ఎక్కువగా ఇళ్లకు తాళాలు వేసి ఉంటున్నాయి.

## జ్ఞాన వెలుగులు పంచుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



**కొడవలూరు,మే21ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం లైబ్రేరి యన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థు లతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థుల చేత గ్రంథా లయ ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం యోగాలో భాగంగా సూర్యనమస్కారాలు చేయిం చారు. తదుపరి విద్యార్థులతో పుస్తక పఠనం నిర్వహించి, భారత దేశ ప్రథమ పౌరురాలు, ప్రధాన మంత్రి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ప్రముఖ నాయకులు, జిల్లా కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారుల పేర్లను బోర్డుపై వ్రాసి వివరించారు .అనంతరం విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## గోనుపల్లి అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



**రాపూరు,మే21ప్రబాతవార్త :** అంగన్‌వాడీలో విద్య పూర్తి చేసుకోని 1వ తరగతికి వెలుతున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. గురువారం పల్లే వీక్షణ కార్యామానికి రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామానికి విచ్చేచిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా,వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ తో కలసి గోనుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి కాసేపు పిల్లలతో సరదాగా గడిపారు. అనంతరం ఆయన అంగన్‌వాడీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంగన్‌వాడీలో సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అన్న విషయాలను తెలుసుకున్నారు. ఈయన వెంట ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, రాపూరు సిడిపిఓ సునంధ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ దందోలు వెంకటేశ్వర రెడ్డి తదితరులున్నారు.

## ఎండలు భగభగ.. జాగ్రత్త
## : ప్రజలకు తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి హెచ్చరిక



**కొడవలూరు, మే 21ప్రభాతవార్త:** మండలంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి సూచించారు. రానున్న రెండు మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అవసరం లేకుండా మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని సూచించారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, అత్యవసర పరిస్థితులు తప్ప బయట సంచరించవద్దన్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఎండదెబ్బ బారిన పడకుండా తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్‌ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే కాటన్ దుస్తులు ధరించడంతో పాటు తలకు టోపీ లేదా గుడ్డ కట్టుకోవాలని చెప్పారు. గొడుగు, కళ్లద్దాలు వినియోగించడం మంచిదన్నారు.ఎండదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తహసీల్దార్ సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

## తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి : మెషిన్ నాట్లపై అవగాహన



**కొడవలూరు, మే 21 ప్రభాతవార్త:** కొడవలూరు గ్రామానికి చెందిన రైతు ఒట్టూరు మల్లికార్జున్ 40 ఎకరాల్లో ట్రాన్స్‌ప్లాంటర్ యంత్రం ద్వారా వరి నాట్లు వేశారు. ఈ పొలాన్ని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. అనిత పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. భూమిని ఎత్తు పల్లాలు లేకుండా పూర్తిగా చదునుగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ట్రేల్లో పెంచిన 18 నుంచి 20 రోజుల వయస్సు గల నారును నాటుకోవాలని తెలిపారు. మొక్కకి మొక్కకి మధ్య 25 సెంటీమీటర్ల దూరం పాటించడం వల్ల గాలి, వెలుతురు బాగా ప్రసరించి చీడపీడల ఉధృతి తగ్గుతుందని చెప్పారు.మెషిన్ నాట్ల ద్వారా కూలీల కొరత సమస్య తగ్గడంతో పాటు, ఒక ఎకరానికి కేవలం 15 కిలోల విత్తనం సరిపోతుందని వివరించారు. అలాగే డ్రమ్ సీడర్ పద్ధతిపై కూడా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వరి కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను తగలబెట్టవద్దని అధికారులు రైతులకు సూచించారు. తాళ్లు కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా భూమిలోని సూక్ష్మజీవులు నశించి నేల సారం తగ్గిపోతుందని హెచ్చరించారు.పంట అవశేషాలను పొలంలోనే కలియదున్నాలని, అవి త్వరగా కుళ్లి ఎరువుగా మారేందుకు యూరియా, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లి తర్వాత కలియదున్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ విజయలక్ష్మి,వి ఏఏ లు పూజిత, తమిమ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## సజావుగా సాధారణ సర్వసభ్య సమావేశం




**కావలి, మే 21 ప్రభాతవార్త :** కావలి మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం స్తానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు మండల ప్రజా పరిషత్ అధ్య క్షురాలు ఆలూరి కొండమ్మ అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ ముజీఫర్ రహీం మం డలస్తాయి అధికారులకు పలు సూచ నలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఇది వేసవికాలం అయినందున గ్రామ పంచాయితీల్లో నీటిసమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు ఎండల బారినపడకుండా చర్యలుచేపట్టాలని పంచాయితీ కార్యదర్శులను కోరడం జరిగింది. పనికి ఆహార పథరం పనులకు వెళ్ళేవారు తప్పనిసరిగా వడదెబ్బబారిన పడకుండా అధికంగా మంచినీటిని, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను తాగాలని కోరారు. సంక్షేమ పథకాలను ప్రతి పంచాయతీకి అందించే బాధయత పంచాయితీ కార్యదర్శులదే అన్నారు. మండల స్థాయిలో అధికారులు వారి శాఖలలో చేసిన, చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పనులు గురించి తెలియజేయడంజరిగింది. ముఖ్యంగా వేసవికాలంలో తాగునీటిపై ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. డిప్యూటి ఎంపిడిఓ సిహెచ్ శ్రీదేవి మండలంలో పారిశుద్ధ్యం, శానిటేషన్ విధానం గురించి వివరిస్తూ ప్రతి పంచాయితీలో వర్మి కంపోస్టు ద్వారా గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. ప్రతి పంచాయితీని ప్రత్యేక అధికారులు నాలుగుసార్లు పరిశీలించాలని అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతి గ్రామ పంచాయితీలోని షెడ్యూల్ ప్రకారం పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో శానిటేషన్ ఇతర వసతులు కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు జంపని రాఘవులు, మండలస్థాయి అధికారులు, పంచాయితీకార్యదర్శులు, ఎంపిటిసీలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కాలనీలో 24న ఉచిత వైద్యశిబిరం ముఖ్యఅతిధిగా
## ఎమ్మెల్యేనీ ఆహ్వానించిన దివ్యాంగుల నాయకులు



**కావలి, మే 21 ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా కావలి పట్టణంలోని ముసునూరు దివ్యాంగుల కాలనీలో ఈనెల 24వ తేది ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిధిగా పాల్గొనాల్సిందిగా కోరుతూ దివ్యాంగుల నాయకులు గురు వారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్టారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు, సామాజిక కార్యకర్త మంగళగిరి వేణుగోపాల్ కలసి ఎమ్మెల్యేకి వైద్యశిబిరానికి సంబంధించిన ఆహ్వాన పత్రిక, మరియు కార్యక్రమ పాంప్లెట్‌ను అందజేశారు. దివ్యాంగులకు వైద్యసేవలు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏరానపటు చేస్తున్నామని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా ఉంటూ మండల వెంకట్రావు అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాడని సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు అండగా నిలవానలి, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు పాల్గొని దివ్యాంగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సాధారణ వైద్య పరీక్షలు కంటి వైద్య నిపుణులు నిర్వమించనున్నట్లు తెలిపారు. ముసునూరు దివ్యాంగుల కాలనీతో పాటు పరిసర ప్రాంతాల దివ్యాంగులు అధికసంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఆర్మూర్ ఇటుక బట్టీల బంధీల విముక్తి
– గూడూరు చేరిన గిరిజన కూలీలు



**గూడూరు, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని ఇటుక బట్టీలలో కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా రోజుకు 18 గంటల పాటు అక్రమంగా నిర్బంధించి శ్రమింపజేస్తున్నారన్న ఫిర్యాదులపై అధికారులు స్పందించి వందల మంది గిరిజన, ఇతర వలస కూలీలను సురక్షితంగా రక్షించారు. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా గూడూరు ఆర్డీవో కార్యాలయం వద్దకు గూడూరు, చిల్లకూరు, సైదాపురం, ఓజిలి, మనుబోలు ప్రాంతాలకు చెందిన గిరిజన కార్మికులను అధికారులు తీసుకురాగా, చిల్లకూరు మండలం తిప్పగుంటపాలెంకు చెందిన గిరిజన కుటుంబాలను చిల్లకూరు తహసీల్దార్ గోపీనాథ్ రెడ్డి పరామర్శించారు. బాధితులను వెంటనే వారి స్వగ్రామాలకు తరలించి, రెండు రోజుల పాటు నిత్యవసర సరుకులు అందజేస్తామని ఆయన హామీ ఇవ్వడంతో, సురక్షితంగా స్వస్థలాలకు చేరుకున్న గిరిజన కార్మికులు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బొచ్చు వెంకమ్మకు ప్రసన్న నివాళి



**కొడవలూరు, మే 21 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొచ్చు సుప్రియ అత్త, వైసీపీ నాయకులు బొచ్చు శ్రీనివాసులు మాతృమూర్తి బొచ్చు వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, గురువారం నార్త్ రాజుపాలెంలోని వారి స్వగృహానికి వెళ్లిన మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి బొచ్చు వెంకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు కూడా పాల్గొని బొచ్చు వెంకమ్మ ఉత్తర క్రియలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ల్ సప్లిమెంటరీ పరీక్షలు



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-విద్య :** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారంనుండి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైయ్యాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జూనియర్ ఇంటర్ విద్యార్థులకు పరీక్షల్లో 4946మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4668మంది హాజరు అయ్యారు. 278మంది గైర్హాజరైయ్యారు. అలాగే మద్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు సీనియర్ ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో 2112 మంది హాజరు కావాల్సి ఉండగా 1893 మంది హజరైయ్యారు. 219మంది గైర్హాజరైయ్యారు. నగరంలోని 7 కేంద్రాలను ఆర్ఐఓ, డిఈఓ 4 కేంద్రాలను, డిఈసి,స్క్వాడ్ బృందాలు 30 కేంద్రాలను తనిఖీచేశారు. ఈ సందర్బంగా ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) టి.వరప్రసాదరావు మాట్లాడుతు నేటి నుండి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అవ్వటం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 28న నిర్వహించ వలసిన ఎకనామిక్స్, మద్యాహ్నం నిర్వహించ వలసిన మ్యాక్స్ 2బి పరీక్ష బక్రీద్ పండుగ సందర్బంగా వాయిదా వేయటం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ పరీక్ష ఎప్పుడుఉంటుంది అనేది త్వరలోనే తెలియజేస్తామన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి శాప్‌లీగ్ అధ్లెటిక్స్ పోటీలు



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-విద్య :** శాప్‌లీగ్ 2026లో భాగంగా గురువారం నగరంలోని స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి శాప్‌లీగ్ అధ్లెటిక్స్ పోటీలు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికలను నిర్వహించారు. ఈ పోటీల్లో ముఖ్యఅతిధులుగా జిల్లా క్రీడాధికారి ఎస్‌కే.జసీం పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీల్లో అండర్ 16, అండర్20 విభాగాల్లో బాల బాలికలకు పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. అలాగే పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ సిబ్బంది, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన లూసిడా చేతివ్రాత శిక్షణా తరగతులు




**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-విద్య :** అచరిత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నగరంలోని స్థానిక కృష్ణచైతన్య కళాశాలలో నిర్వహించిన లూసిడా చేతి వ్రాత శిక్షణా తరగతులు గురువారంతో ముగిసాయి. ముగింపు సందర్బంగా సీనియర్, జూనియర్ విద్యార్థులకు చేతి వ్రాత పోటీలను నిర్వహించి, ఉత్తమంగా నిలిచిన వారికి సర్టిఫికేట్స్‌ను అందజేశారు. మూడు రోజులపాటూ జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ కృపాల్, రత్న శేఖర్, పద్మజ, సుహాసిని, లక్ష్మణరాజు, సుధాకర్, యేసయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్



**గూడూరు, మే 21, ప్రభాతవార్త** విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అని డ్వామా పి.డి. శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆరు మండలాల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పి.డి. శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకంలో గతంలో చోటు చేసుకున్న లోపాలను సమీక్షించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పథకం అమలులో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఇంచార్జి ఏపిడి గాయత్రి దేవి, ఏపీవో పెంచలయ్య, అన్ని మండలాల ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**గూడూరు, మే 21, ప్రభాతవార్త** గూడూరు రెండవ పట్టణంలోని 30వ వార్డు నాయుడు కాలువ కట్ట ఎస్‌టి కాలనీలో చడమల లోకేష్ అని 17 ఏళ్ల యువకుడు ఉదయం మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు, పారిశ్రామిక వేత్త యద్దల నరేంద్ర రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. గూడూరు మండల ఎంపీపీ అయినటువంటి బూదూరు గురవయ్య వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

## బూదనం గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్.. 14 బైక్‌లు సీజ్



**చిల్లకూరు, మే 21, ప్రభాతవార్త** మండలం బూదనం గ్రామంలో పోలీసులు ముమ్మరంగా కార్డన్ సెర్చ్ గురువారం నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా సరైన పత్రాలు లేని 14ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గ్రామంలో ఉంటున్న ఇతర రాష్ట్రాలకు చెందిన 27 మంది వ్యక్తుల వేలి ముద్రలను సేకరించి పరిశీలించారు. గూడూరు రూరల్ సీఐ కిషోర్ బాబు, ఎస్సై సురేష్ బాబు అక్కడి గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమై, నేరాల నియంత్రణ మరియు ముందస్తు రక్షణచర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అను మానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

## కలెక్టర్‌కు స్వాగతం పలికన చెన్ను అశోక్ రెడ్డి



**రామకూరు(రాపూరు), మే21ప్రభాతవార్త** పల్లే వీక్షణ కార్యక్రమానికి గురువారం రాపూరు మండలంలోని రామకూరు గ్రామానికి విచ్చేచిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రామకూరు చెరువులో ఉపాధి పనులు పరిశీలనకు వచ్చిన కలెక్టర్‌కు పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు పూల బోకే అందజేసి కార్యక్రమానికి స్వాగతం పలికారు.

## ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



గోనుపల్లి(రాపూరు), మే21ప్రభాతవార్త పదవతరగతి పలితాలో ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేకంగా అభినందించారు. గోనుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్లరామకృష్ణలు మెమోంటో, ప్రశంశా పత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు, మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు తదితరులున్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం



విడవలూరు, మే 21 ప్రభాతవార్త:మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, హోమ కార్యక్రమాలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా చల్లా సాయికృష్ణ, హేమ దంపతులు వ్యవహరించగా, ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## కోవూరు కార్టూనిసు సాయికృష్ణ కు విశిష్ట బహుమతి





**కోవూరు, మే21 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన ప్రముఖ కార్యూనిస్ట్ రిటైర్డ్ తహసీల్దార్‌గా పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి పొన్నగంటి సాయి కృష్ణ హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారులు కేవీ రమణాచారి చేతుల మీదుగా కార్టూన్ పోటీల్లో విశిష్ట బహుమతి పొందారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ కార్టూనిస్టు సాయి కృష్ణ వేస్తున్న చిత్రలు ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టు కోవడమే కాకుండా మంచి సందేశాన్ని కూడా అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. తొలి తెలుగు కార్టూనిస్టు తనిశెట్టి రామారావు స్మారక అవార్డులో భాగంగా నిర్వహించిన తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ వేడుకల్లో కోవూరుకు చెందిన పొన్నగంటి సాయికృష్ణ ప్రత్యేక ప్రశంసాపత్రం పొందడం పట్ల సహచర మిత్రులు సాయికృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్యానందం ఎడిటర్ రాము, సినీ డైరెక్టర్ వీఎన్ ఆదిత్య, సినీ నటులు జెన్ని త్రయంబకశర్మ, కార్టూన్ ఎడిటర్ ఆదిత్య, బాపు రమణ అవార్డు అధ్యక్షుడు సుబ్బరాజు, తదితరులు ఉన్నారు.

## నెల్లూరు అపోలో హాస్పిటల్‌కు అరుదైన ఘనత

- 800పైగా రోబోటిక్ సర్జరీలు పూర్తి
- అరుదైన మైలురాయిని దాటిని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్
- అద్భుతమైన వైద్య సేవలు అందిస్తున్న ఆర్థోపెడిక్ విభాగం
- 800పైగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి
- త్వరలోనే వెయ్యికి చేరుకుంటామంటున్న వైద్య బృందం
- తక్కువ ఫీజులతోనే జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు
- మీడియా సమావేశంలో అపోలో ఆర్థోపెడిక్ విభాగ వైద్య బృందం



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ఒక అద్భుతమైన మైలురాయిని దాటిందని హాస్పిటల్ ఆర్థోపెడిక్, రోబోటిక్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్‌రెడ్డి, ఆర్థోస్కోపీ వైద్యులు, స్పోర్ట్స్ ఇంజురీ స్పెషలిస్టు డాక్టర్ చీమల విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బింధు భార్గవిరెడ్డితో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. నెల్లూరు అపోలో హాస్పిటల్ చరిత్రలో నేడు ఒక శుభదినమని అన్నారు. ఇప్పటి వరకు 800కు పైగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్(కీళ్ల మార్పిడి), శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు. అంకితభావంతో కలిగిన వైద్య బృందం యొక్క నిరంతర కృషి, సహకారంతో అతి త్వరలోనే 1000 శస్త్ర చికిత్సల మైలురాయిని చేరుకోబోతున్నామని డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్‌రెడ్డి, డాక్టర్ చీమల విక్రమ్ రెడ్డి స్పష్టం చేశారు. రోగి ఆరోగ్యం విషయంలో అత్యున్నత సంరక్షణ ద్వారా ఆధునీక, నాణ్యమైన చికిత్సను అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో అందిస్తున్నామన్నారు. కేవలం రోగిని సంపూర్ణ ఆరోగ్యవంతునిగా మార్చడమే కాకుండా ప్రతి శస్త్ర చికిత్సతో ఆధునికమైన విధానాలను అనుసరిస్తున్నామని వెల్లడించారు. రోబోటిక్ సర్జరీ ద్వారా ఖచ్చితమైన ఫలితాలను సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకున్న పూర్తి ఆటోమేటిక్ రోబోటిక్ టెక్నాలజీ పరికరాలు నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా 100 శాతం ఖచ్చితమైన ఫలితాలను సాధిస్తున్నామని వివరించారు. అంతే కాకుండా ఈ అత్యాధునిక రోబోటిక్ సర్జరీలు సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా ఫీజులను సవరించామన్నారు. గత 12 ఏళ్లుగా మాపై ఉంచిన నమ్మకానికి, అందిస్తున్న మద్దతుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్‌రెడ్డి, డాక్టర్ చీమల విక్రమ్‌రెడ్డి తెలిపారు. రోగి త్వరగా కోలుకునే ప్రక్రియలో మా ఆర్థోపెడిక్ విభాగం ఎప్పుడూ తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం హాస్పిటల్ డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బింధు భార్గవిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో మోకాళ్ల నొప్పితో బాధపడే వారికి తక్కువ ఫీజులతోనే అత్యాధునికైన రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్(కీళ్ల మార్పిడి), శస్త్ర చికిత్సలను తమ వైద్య బృందం విజయవంతంగా నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్యం కోసం అత్యంత సురక్షితమైన, ఆధునిక వైద్యం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## నెల్లూరు రూరల్‌కూ విస్తరించిన నారాయణ నేత్ర జ్యోతి మహా యజ్ఞం

- పేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం
- రూరల్ పరిధిలో నారాయణ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి
- 55 రోజులు 7 వేలకు పైగా కంటి పరీక్షలు.
- నిజమైన సేవ కోసం: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం** ఒక నిరుపేద వృద్ధురాలు చెంచమ్మ ఆవేదన నుండి పుట్టిన నారాయణ నేత్ర జ్యోతి మహా యజ్ఞం నెల్లూరు నగరంతో పాటు రూరల్ నియోజకవర్గానికి సైతం విస్తరించింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ పిలుపు మేరకు, గురువారం నాడు నెల్లూరు రూరల్ పరిధిలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి నారాయణ 3 కోట్ల సొంత నిధులతో ఏర్పాటు చేసిన"నారాయణ ఆన్ వీల్స్ మొబైల్ క్లినిక్ ద్వారా.. ఇకపై వారానికి 3 రోజులు సిటీలో, 2 రోజులు రూరల్ పరిధిలో నిరుపేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యాన్ని అందించనున్నారు. ముడతలు పడ్డ కళ్లల్లో సరికొత్త కాంతిని, పేదల పెదవులపై చిరునవ్వులను పూయిస్తూ ఈ మానవతా కార్యక్రమం విజయవంతంగా 55వ రోజుకు చేరుకుంది.

ఈ 55 రోజుల స్వల్ప వ్యవధిలోనే నారాయణ సేవా సంకల్పం సరికొత్త రికార్డులను సృష్టించింది. ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 7,116 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 4,025 మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. అలాగే చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న 150 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి సర్జరీలు పూర్తి చేసి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. దీనితో పాటు, నారాయణ దంత సురక్ష ద్వారా మరో 4,646 మందికి ఉచితంగా దంత చికిత్సలు అందించి, నెల్లూరు సిటీ, రూరల్ ప్రజల గుండెల్లో మంత్రి నారాయణ ,స్థానిక టీడీపీ నేతలు చెరగని ముద్ర వేసుకున్నారు..ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న నారాయణ నేత్రజ్యోతి ,నారాయణ దంత సురక్ష సేవలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రూరల్ నియోజకవర్గానికి కూడా విస్తరించినట్లు తెలిపారు. "నారాయణ నేత్ర జ్యోతి నారాయణ దంత సురక్ష కార్యక్రమాలను ప్రతి వారం గురువారం, శుక్రవారం రోజుల్లో రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించబోతున్నామని ప్రకటించారు. ఇవి కేవలం నామమాత్రపు పరీక్షల శిబిరాలు కావని, ఇక్కడ పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడంతో పాటు, అవసరమైన వారికి ఏడాది పాటు నారాయణ హాస్పిటల్‌లో ఉచితంగా తదుపరి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. కేవలం ఫోటోల కోసం కాకుండా ప్రజలకు నిజమైన సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, కూటమి నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ఈ శిబిరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సుధా,రఫీ, తిబిలీ శేఖర్ రెడ్డి , సురేంద్ర బాబు మరియు 26 డివిజన్ కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు, వార్డ్ ప్రెసిడెంట్ గుండాల రవి క్లస్టర్ గంగాధర్,గ్రూప్ క్లస్టర్ రాఘవేంద్ర రావు నాయకులుగుండాల మస్తాన్ ,శ్రీకొలను శ్రీనివాసులు రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎస్.కె. సలీమ్,సులోచన, సంధ్య,పసల హరికృష్ణ,ఎస్.కె. షాలి,తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి నుంచి గిరిజన కూలీలకు విముక్తి - స్వస్థలాలకు పంపిన రెవెన్యూ







**కోవూరు, మే21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో ఇటుకల బట్టీల వద్ద వెట్టిచాకిరి చేస్తూ మగ్గిపోతున్న కోవూరు మండలానికి చెందిన 56 మంది గిరిజనులకు ఎట్టకేలకు విముక్తి లభించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాకు చెందిన 481 మంది గిరిజనులకు నిజామాబాద్ జిల్లాలో ఇటుకల బట్టి వద్ద వెట్టిచాకిరి చేస్తున్న సమాచారం రావడంతో ఈ మేరకు వారిని అక్కడి నుంచి సురక్షితంగా కోవూరుకు తీసుకువచ్చి కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య వద్ద హాజరుపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారుల సూచనలతో 56 మంది గిరిజన రికార్డులను ప్రత్యేకంగా నమోదు చేసి వారందరినీ ఒక ప్రత్యేకమైన బస్సు ఏర్పాటు చేసి వారి వారి గ్రామాలకు తరలించడం జరిగిందన్నారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ బషీర్ 56 మంది గిరిజనులకు అన్నా క్యాంటీన్‌లో భోజనం ఏర్పాటు చేసి వారి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో వెట్టిచాకిరి నుంచి విముక్తి కలిగిన గిరిజనులు సంతోషంగా వారి స్వస్థలాలకు బయలుదేరారు.

## ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆగని చికెన్ వేస్ట్ దందా - పట్టించుకోని మత్స్యశాఖ





**కోవూరు, మే21 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు పూర్తిస్థాయిలో దెబ్బతినేలా చర్యలు తీసుకుంటున్న చికెన్ వేస్ట్‌ను కోవూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా రొయ్యల గుంటల్లో వేయవద్దని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇచ్చినా ఈ చికెన్ వేస్ట్ రవాణా మాత్రం కొనసాగుతూనే ఉంది. కేవలం పోలీస్ శాఖ మాత్రమే ఎమ్మెల్యే సూచనలతో చికెన్ వేస్ట్ వాహనాలపై దృష్టి సారించిందే తప్ప ప్రధానమైన మత్స్యశాఖ మాత్రం దీనిపై ఆశించిన మేర చొరవ చూపుతున్న దాఖలాలు లేవు. ఫలితంగా చెన్నై, బెంగుళూరు ప్రాంతాల నుంచి ఈ చికెన్ వేస్ట్ నిరాటంకంగా సరఫరా అవుతూనే ఉంది. తాజాగా గురువారం తెల్లవారుజామున చెన్నై నుంచి ముంబాయి జాతీయ రహదారి మీదుగా చికెన్ వేస్ట్‌తో వెళ్తున్న లారీని రాబడిన సమాచారం మేరకు కోవూరు ఎస్సై ముత్యాలరావు సిబ్బందితో దాడులు చేశారు. ఈ మేరకు వాహనాలను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడమే కాకుండా ఆ చికెన్ వేస్ట్ వాహనాన్ని స్థానిక పెన్నానదిలో పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగించే చికెన్ వేస్ట్ వాహనాలను తరలించినా వాడినా సంబంధిత రైతులపై శాఖాపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



**కోవూరు, మే21 ప్రభాతవార్త** :కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య మాట్లాడుతూ నెలలో నాలుగు పర్యాయాలు ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఈ గ్రామసభకు హాజరై వారి సమస్యలను అర్జీ రూపంలో అందజేస్తే వాటిని పరిశీలించి తగు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని లేగుంటపాడు గ్రామంలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 5 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, డిప్యూటీ ఎంపీడీవో సురేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, రైతులు ఉన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ 99 శాతం పూర్తి : డాక్టర్.నాగరాజు




**కోట, మే 21 ప్రభాతవార్త** కోట మండలం చిట్టేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ 99 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి డా.జి. నాగరాజు తెలిపారు. ఆయన తన కార్యాలయాంలో గురువారం ప్రభాతవార్తతో మాట్లాడారు. భవిష్యత్తులో మహిళలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. వ్యాక్సిన్ వల్ల ఉపయోగాలను వివరించారు.

## అబ్దుల్ అజీజ్‌ను సత్కరించిన ముఫ్తీ మొహమ్మద్ ఇలియాస్

- అబ్దుల్ అజీజ్ విద్య కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయం
- ఆఫ్ కారే ఉలమా రాష్ట్ర అధ్యక్షులు, అల్కా అరబిక్‌కాలేజీ ప్రిన్సిపల్ షేక్ ముఫ్తీ మొహమ్మద్ ఇలియాస్



**నెల్లూరు, మే 21, ప్రభాతవార్త-వైద్యం** ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను నగరంలోని హరనాథపురంలో గల ఆయన నివాసంలో ఆఫ్ కారే ఉలమా రాష్ట్ర అధ్యక్షులు, అల్కాఅరబిక్ కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ ముఫ్తీ మొహమ్మద్ ఇలియాస్ మర్యాదపూర్వకంగా కలిసి అజీజ్‌ను సత్కరించారు. మాట్లాడుతూ తనకు చాలా సంతోషంగాఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అయిన అబ్దుల్ అజీజ్ విద్యకోసం చేస్తున్న సేవలు అమోఘమని, ప్రశంసనీయమని అన్నారు. దాని గురించి ఎంత చెప్పినా తక్కువేనని అజీజ్‌ను కొనియాడారు. అజీజ్ రాజకీయల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని, రాజకీయంగా పురోగతి చెందాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నానన్నారు.

## వెట్టిచాకిరి చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**కావలి, మే 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా అర్మూరు మండలలోని దేగంపూడి గ్రామంలో నెల్లూరు జిలాలకు చెందిన (యానాది) కులంకు చెందిన 700మందిని ఇటుక బట్టీల వద్ద వెట్టిచాకిరి చేయించి వారిని చిత్రహింసలకు గురిచేసిన ఇటుకబట్టి యజమానులు వీరిని తిసుకెళ్లిన మేస్త్రీలపై ఎస్‌సి, ఎసిటి, ఫోక్సో చట్టాలతో కఠినంగా శిక్షించాలని ప్రజా గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు డిమాండ్‌చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్‌క్లబ్‌లో వారు మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన యానాదులకు కొంతమంది మేస్త్రీలు పనికల్పిస్తామని ఆశ చూపించి ఇటుక బట్టీల వద్దచేర్పించారు. వీరి వద్ద వెట్టిచాకిరి చేయిస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసేవారని తెలిపారు. వారానికి 600నుంచి 800లోపు డబ్బులు చెల్లిస్తూ ఉండేవారన్నారు. ఇలా వెట్టిచాకిరి నుంచి ఓ వ్యక్తి తప్పించుకొని హైకోర్టు లీగల్‌సెల్ అథారిటికి ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతోరాష్ట్ర లీగల్‌సెల్ అథారిటి జ్యుడిషియల్ జిల్లా అధికార యంత్రాగం రిస్క్యూ అపరేషన్ చేపట్టి వెట్టిచాకిరి నుంచి వారిని విముక్తి కల్పించడం జరిగింది. అనంతరం వారిని సొంత గ్రామాలకు వెళ్ళాలని హైకోర్టు ఆదేశించారు. జిల్లాలోని వివిద మండలాలకు చెందిన వారిని జిల్లాజడ్జి రవెన్యూ చైల్డ్ వేల్పేర్ తదితర డిపార్ట్‌మెంట్ల వారి వద్ద నుంచి వివరాలు సేకరించి వారి వారి ఇళ్ళకు పంపడం జరిగిందన్నారు. వెట్టిచాకిరి చేయించిన వారికి వెట్టిచాకిరి చట్టంతోపాటు హింసకు గురిచేసేందుకు తీసుకువెళ్ళిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకొని గిరిజనులకు అందాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజా, గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ఏఐటియుసి ఉపాధ్యక్షులు దామ అంకయ్య, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి గిరిజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు దివారి ప్రభాకర్, గిరిజన ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బత్తిన లక్ష్మీ శేఖర్, యానాది మహానాడు జాతీయ అధ్యక్షులు ఇండ్ల రవి, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి మెంబర్ బాపట్ల సత్యవతమ్మ తదితరులు పాల్గొన్నారు.